క్లుప్తంగా

పెట్రోల్ బంకు కోసం స్థల పరిశీలన



బిచ్కుంద(జుక్కల్): మహిళా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ బంకుల ఏర్పాటుకు శుక్రవారం తహసీల్దార్ వేణుగోపాల్ రోడ్డు పక్కన ఆనుకొని ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. పెట్రోల్ బంకు కోసం ప్రభుత్వ స్థలం గుర్తించి నివేదిక పంపించాలని జిల్లా అధికారుల ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తహసీల్దార్ తెలిపారు. బాన్సువాడ, కందర్‌పల్లి వద్ద ప్రభుత్వ అసైన్‌మెంట్ భూమిని పరిశీలించాం, బంకు నిర్వహణ కోసం అనుకూలంగా ఉన్న భూములను గుర్తించి నివేదిక పంపిస్తున్నామని తెలిపారు. ఆర్ఐ రవీందర్, జూనియర్ అసిస్టెంట్ కుషాల ఉన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఎర్రాపహాడ్‌లో లబ్ధిదారులకు శుక్రవారం కల్యాణలక్ష్మి చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు ఇంటింటికి తిరుగుతూ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.నాయకులు షౌకత్‌అలీ, మల్లేశ్, గైని రాజలింగం, లక్ష్మణ్‌చారి, జలంధర్‌రెడ్డి, శ్యాంరావు, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు..



దోమకొండ: అంబారిపేటలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. స్థానిక ఎల్లమ్మ ఆలయం వద్ద గ్రామానికి చెందిన దుండగుల రజనీకాంత్‌కు వీరు రూ.60వేల చెక్కును అందించారు. మాజీ జెడ్పీటీసీ తీగల తిరుమల గౌడ్, నాయకులు పల్లె రామస్వామి గౌడ్, సీతారాం మధు, ఆశబోయిన శీను, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఈశ్వర్ గౌడ్, నాయకులు దేవునిపల్లి రాజం, నిమ్మ వినీత్, రాజయ్య, లింగ గౌడ్, మైసగౌడ్, బాబు, రాజు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వరాలయం హుండీ లెక్కింపు

భిక్కనూరు: దక్షిణ కాశీగా పేరొందిన భిక్కనూరు సిద్ధరామేశ్వరాలయం హుండీని శుక్రవారం లెక్కించారు. వంద రోజుల్లో ఆలయం హుండీ ఆదాయం రూ.4 లక్షల ఇరవై వేల ఏడు వందలు వచ్చింది. దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్ కమల, ఈవో శ్రీధర్, గ్రామస్తులు మహేందర్‌రెడ్డి, లింబాద్రి, నాగభూషణం, నీల అంజయ్య, చీకోటి ప్రభాకర్, సిద్ధగౌడ్, భక్తులు పాల్గొన్నారు.

కాలభైరవుడి హుండీ..


రామారెడ్డి: ప్రముఖ పుణ్యక్షేత్రం ఇసన్నపల్లి(రామారెడ్డి)లో వెలసిన కాలభైరవుడి హుండీని శుక్రవారం లెక్కించారు. హుండీ లెక్కింపును దేవాదాయ సహాయ కమిషనర్ బి.విజయ రామారావు, ఈవో ప్రభుగుప్తా పర్యవేక్షించారు. మొత్తం హుండీని లెక్కించగా రూ.2 లక్షల 18 వేల 81 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో ప్రభుగుప్తా తెలిపారు. దేవాదాయ సహాయ కమిషనర్ విజయ రామారావు, ఈవో ప్రభుగుప్తా, అర్చకులు పాల్గొన్నారు.

సోయా పంట పరిశీలన



మద్నూర్(జుక్కల్): పెద్ద శక్కర్గా శివారులోని సోయాబీన్ పంటను శుక్రవారం ఏరువాక శాస్త్రవేత్తలు అనిల్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి రాజు.. రైతులతో కలిసి పరిశీలించారు. నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్ పథకం(ఎన్ఎంఈవో) కింద డీఎస్‌బీ34 రకం సోయాబీన్ విత్తనాలు తీసుకొని వేసిన రైతుల భూముల్లో క్షేత్ర స్థాయిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పంట యాజమాన్య పద్ధతులను వారు రైతులకు వివరించారు. సోయాకు సోకిన పొగాకు లద్దె పురుగు, పల్లాకు తెగులు గమనించి తగు నివారణ చర్యలను సూచించారు. ఎఫ్‌పీవో చైర్మన్ గోపాల్, ఏఈవో సరీజ, రైతులు పాల్గొన్నారు.

పొతంగల్ కలాన్ శివారులో..



గాంధారి(ఎల్లారెడ్డి):మండల పరిధిలోని పొతంగల్ కలాన్ శివారులో శుక్రవారం పర్యటించి క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించినట్లు ఏవో రాజలింగం తెలిపారు. సోయాబీన్, వరి పైర్లను పరిశీలించినట్లు తెలిపారు. సస్య రక్షణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సంబంధిత రైతులకు సూచించినట్లు తెలిపారు.

వైద్యులున్నా.. పరికరాలు సున్నా..!

- ఎల్లారెడ్డి పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిలో డెంటల్ విభాగం పరిస్థితి
- ఇబ్బందులు పడుతున్న దంత సంబంధిత బాధితులు
- పట్టించుకోని వైద్యాధికారులు

ఎల్లారెడ్డిరూరల్: అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శనిలా తయారైంది ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలోని దంత వైద్య విభాగం పరిస్థితి పరిస్థితి. ఆస్పత్రిలో దంత వైద్యురాలు ఉన్నప్పటికి దంత సంబంధిత పరికరాలు లేవు. ఆస్పత్రికి గత ఏడాది డెంటల్ చైర్‌ను ఉన్నతాధికారులు పంపారు. సాధారణంగా అన్ని సౌకర్యాలు ఉండి వైద్యులు లేని ఆస్పత్రులు ఉంటాయి కాని ఎల్లారెడ్డిలో మాత్రం వైద్యులు ఉండి, పరికరాలు లేక రోగులకు సరిపడా వైద్యం అందడం లేదు.రోగులను పరీక్షించేందుకు సైతం ఆస్కారం లేకుండా పోయింది. దీంతో దంత సంబంధిత బాధితులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పరికరాలను పంపాలని ఏడాది క్రితం ఉన్నతాధికారులకు నివేదికలను పంపినప్పటికి ఇంత వరకు దానికి సంబంధించిన పరికరాలు రాలేదు. ఉన్నతాధికారులు స్పందించి పరికరాలను పంపించి ఇబ్బందులు లేకుండా చూడాలని స్థానికు లు కోరుతున్నారు.



ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో వృథాగా పడి ఉన్న డెంటల్ చైర్

మందులు ఇచ్చి పంపారు



పంటి నొప్పి ఉండడంతో దవాఖానాకు వస్తే డాక్టరమ్మ మందులు ఇచ్చి పంపిండ్రు. పన్ను చూడమని అడిగితే దానికి సంబంధించిన పరికరాలు లేవని అన్నారు. మందులు వేసుకున్నంత సేపు నొప్పి తక్కువగా ఉంటున్నది. మళ్లీ నొప్పి వస్తోంది.

– సోని, హాజీపూర్‌తండా

నివేదిక పంపాం

ఎల్లారెడ్డి ప్రభుత్వాస్పత్రిలో దంత వైద్యులు శ్వేత విధులను నిర్వర్తిస్తున్నది. కాని డెంటల్‌కు సంబంధించిన పరికరాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పరికరాలను పంపాలని ఉన్నతాధికారులకు నివేదికను పంపాం. పరికరాలు రాగానే దానికి సంబందించిన వైద్యం అందిస్తాం.

– రవీంద్రమోహన్, ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్, ఎల్లారెడ్డి

త్వరలో ఆస్పత్రిని నూతన భవనంలోకి మారుస్తాం

డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి

పిట్లం(జుక్కల్): పిట్లం ప్రభుత్వ ఆస్పత్రిని త్వరలో నూతన భవనంలోకి మారుస్తామని డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆమె శుక్రవారం పిట్లంలో నిర్మించిన నూతన ఆస్పత్రి భవనాన్ని పరిశీలించి మాట్లాడారు. పిట్లంలో నిర్మించిన నూతన ఆస్పత్రి భవనం పనులు పూర్తి అయ్యాయని, విద్యుత్ పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. అనంతరం పిట్లం మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను తనిఖీ చేశారు. అతి త్వరలోనే నూతన భవనంలోకి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను మార్చి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. ఆస్పత్రి రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ రవీంద్ర మోహన్, ఆస్పత్రి సిబ్బంది ఉన్నారు.



భవనాన్ని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ విజయలక్ష్మి

ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి



భిక్కనూరు: ప్రభుత్వం తెలంగాణ యూనివర్సిటీకి మంజూరు చేసిన ఇంజినీరింగ్ కళాశాలను సౌత్‌క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని విద్యార్థి జేఏసీ పూర్వ అధ్యక్షుడు పీబీ.సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సౌత్‌క్యాంపస్‌లో మాట్లాడుతూ.. ఐదు జిల్లాల విద్యార్థులకు సౌత్ క్యాంపస్ అనుకూలంగా ఉంటుందని అన్నారు. రాష్ట్ర రాజధానికి కేవలం వంద కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారి పక్కన ఉన్న సౌత్‌క్యాంపస్‌లో ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటుకు అన్ని రకాల వసతులు ఉన్నాయన్నారు. అధికారులకు ప్రభుత్వానికి పలు మార్లు వినతి పత్రాలను కూడా సమర్పించారన్నారు. విద్యార్థి నేతలు శ్రీనివాస్, హరికృష్ణ, యోగేష్, పవన్, రాజు, పాండు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను ప్రవేశపెట్టాలి



ప్రిన్సిపల్‌ను కలిసిన విద్యార్థి సేన ప్రతినిధులు

కామారెడ్డి అర్బన్/కామారెడ్డిటౌన్: కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు ప్రవేశపెట్టాలని విద్యార్థి సేన నేతలు డిమాండ్ చేశారు. శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కె.విజయ్‌కుమార్‌కు విద్యార్థిసేన జిల్లా అధ్యక్షుడు కే.వినయ్ కుమార్ వినతిపత్రం అందజేశారు. జిల్లా నుంచి అనేక మంది పేద,మధ్య తరగతి విద్యార్థులు వ్యయప్రయాసలతో హైదరాబాద్ వెళ్లి ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు చేస్తున్నందున అందరికి అందుబాటులో ఈ కోర్సులను కామారెడ్డి కళాశాలలో ప్రవేశపెట్టాలని జిల్లా ఎమ్మెల్యేలు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సీఎం దృష్టికి తీసుకుపోవాలని వినయ్‌కుమార్ కోరారు.నాయకులు ప్రద్యుమ్న,గోపాల్,అంజి, వంశీ,రవళి,ప్రవళిక,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలకు తరలిరావాలి



కామారెడ్డి అర్బన్: సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా ఈనెల 10న హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించే జయంతి ఉత్సవాలకు పెద్ద ఎత్తున తరలి రావాలని జై గౌడ ఉద్యమం జాతీయ అధ్యక్షుడు వి.రామారావు గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. నేతలు మురళీగౌడ్, బి.లింగాగౌడ్, ఎ.శ్రీనివాస్‌గౌడ్, ఐ.సిద్ధాగౌడ్, శేఖర్‌గౌడ్, బి.సురేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలి

- ఆర్డీవో పార్థసింహారెడ్డి

గాంధారి(ఎల్లారెడ్డి): ఇంటి ఆవరణలతో పాటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ ప్రదేశాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన గండివేట్ తండా, హేమ్లానాయక్ తండా, పల్లెల మడుగు తండాల్లో ఎంపీడీవో రాజేశ్వర్‌తో కలిసి పర్యటించారు. శుక్రవారం డ్రైడే సందర్భంగా తండాల్లో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. పల్లెల మడుగు తండాలో పాఠశాలను సందర్శించారు. వనమహోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో ఎఫ్‌ఆర్వో హేమ చందనతో కలిసి మొక్కలు నాటారు.



మొక్కలు నాటుతున్న ఆర్డీవో పార్థసింహారెడ్డి

వీధుల్లో పారిశుద్ధ్య లోపం



బొప్పాస్‌పల్లిలో బురదమయంగా మారిన వీధి

నస్రుల్లాబాద్: బొప్పాస్‌పల్లిలో వీధులు అపరిశుభ్రంగా మారాయి. వర్షాకాలం కావడంతో వీధులన్నీ కంపుకొడుతున్నాయి. ఎక్కడికక్కడ నీరు నిల్వ ఉండి పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తాచెదారం నిండిపోయి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. వారానికి ఒక్క రోజు ఇళ్లలో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలని అధికారులు చెబుతున్నారు. కానీ వీధులు మాత్రం అస్తవ్యస్తంగా ఉండటంతో గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

పని ఒత్తిడి తగ్గించండి

లింగంపేట(ఎల్లారెడ్డి): పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎంపీడీవో నరేష్‌కు మండలంలోని కార్యదర్శులు కోరారు. ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గ్రామ పంచాయతీలలో పనులు ఎక్కువగా ఉంటాయని, అదనంగా ఉపాధి హామీతో పాటు పలు రకాల పనులు తమకే అప్పగించడం ద్వారా మానసిక ఒత్తిడికి లోనవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడి తగ్గించపోతే సామూహికంగా సెలవులు పెడతామని అధికారులకు వివరించారు. అధికారులు స్పందించి పని ఒత్తిడి తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎంపీడీవోకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు

అన్నా బావూసాఠే ప్రతి ఒక్కరికీ ఆదర్శం



మద్నూర్(జుక్కల్): అన్నాబావూసాఠే ప్రతి ఒక్కరికి ఆదర్శమని, ఆయన అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని బీజేపీ ఓబీసీ అసెంబ్లీ కన్వీనర్ తులా వార్ సంతోష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోనాల చౌరస్తా వద్ద గల అన్నాబావూసాఠే విగ్రహం వద్ద జయంతి కార్యక్రమం నిర్వహించారు. విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ నాయకులు తుకారాం, కృష్ణ, తమ్మె అజయ్, యాదవ్‌రావ్, శ్రీపద్, సుభాష్ ఉన్నారు.

ఘనంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎల్లారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, పక్కన మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీకాంత్



కస్తూర్బా పాఠశాలలో ఏఎంసీ చైర్ పర్సన్ రజిత



ఎల్లారెడ్డిలో అన్నదానం చేస్తున్న శ్రీకాంత్

సాక్షి నెట్‌వర్క్:ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేకులు కోసి పంచి పెట్టారు. ఆలయాల్లో ఆయన పేరిట ప్రత్యేక పూజలు చేశారు. అన్నదానం నిర్వహించారు. పలుచోట్ల ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు ఈ సందర్భంగా రామారెడ్డిలోని కాలభైరవుడి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



తాడ్వాయిలో..



గోపాల్‌పేటలో ..

పాఠశాల భవనం మంజూరుకు కృషి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థులు

లింగంపేట(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల భవనం మంజూరుకు కృషి చేస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు హామీ ఇచ్చారు. శుక్రవారం ఎమ్మెల్యే బర్త్ డే సందర్భంగా లింగంపేట బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎన్నో ఏళ్లుగా పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. బర్త్ డే గిఫ్ట్‌గా పాఠశాల భవనం మంజూరు చేయించాలని విద్యార్థులు కోరారు. దాంతో ఆయన స్పందించారు. మూడు ఎకరాల స్థలంలో నూతన పాఠశాల భవనం నిర్మాణానికి హామీ ఇచ్చారు.

స్వచ్ఛ బాన్సువాడకు సహకరించాలి



పాత బాన్సువాడలో అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు



ఎల్లారెడ్డిలో అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ మహేష్‌కుమార్

బాన్సువాడ: స్వచ్ఛ బాన్సువాడకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు అన్నారు.శుక్రవారం పట్టణంలోని పాత బాన్సువాడ గూడెంగల్లీలో ఫ్రైడే..డ్రైడేను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇళ్లలో నిల్వ ఉంచిన నీటిని ప్రతి శుక్రవారం పారబోయాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.తడి చెత్త-పొడి చెత్త వేరువేరుగా వేయాలని సూచించారు.పట్టణంలో దుకాణాల ముందు చెత్త వేస్తున్న దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చారు. మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడుమల లింగం, వార్డు ఆఫీసర్ శ్రీనివాస్, సిబ్బంది సతీష్, హన్మాండ్లు తదితరులున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎల్లారెడ్డి: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ అవగాహన కల్పించారు.శుక్రవారం పట్ట ణంలోని రెండో వార్డులో ప్రజలకు తడి, పొడి చెత్త వేరువేరుగా ఉంచాలని అన్నారు. పారిశుద్ధ్య సిబ్బందికి వైద్య పరీక్షలు చేసి మందులను అందజేశారు.

సమాచారం..

4న యోగాసన సిటీ లీగ్ పోటీలు



కామారెడ్డి అర్బన్: అస్మిత యోగాసనా సిటీ లీగ్-2025-26 యోగాపోటీల వాల్‌పోస్టర్‌ను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆవిష్కరించారు. యోగా అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న స్థానిక జయశంకర్ కాలనీలోని జిల్లా యోగా భవన్‌లో యోగాసనా పోటీలుంటాయని అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి తెలిపారు. యోగాచార్యులు గరిపల్లి అంజయ్యగుప్తా, ప్రతినిధులు బి.రఘుకుమార్, బద్దం అనిల్‌రెడ్డి, శ్రీలత, హిమబిందు, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నేడు శనేశ్వరుడికి తైలాభిషేకం

కామారెడ్డి అర్బన్: స్థానిక ఎస్ఆర్ గార్డెన్ వెనుక వైపు గల వైద్యనాథేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలోని శని శింగనపురం శనేశ్వరుడికి వేద పండితులు అంజనేయశర్మ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటల నుంచి 11 కిలోల తైలంతో అభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

భిక్కనూరుకు ప్రభుత్వ సలహాదారు రాక

భిక్కనూరు: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ శనివారం భిక్కనూరు మండల కేంద్రానికి విచ్చేస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి భీంరెడ్డి శుక్రవారం తెలిపారు. స్థానిక జీపీ కార్యాయలంలో ఉదయం 9 గంటలకు నూతన రేషన్‌కార్డులను పంపిణీ చేస్తారన్నారు. లబ్ధిదారులు, కాంగ్రెస్ శ్రేణులు కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

రేపు మండల స్థాయి వాలీబాల్ పోటీలు

బీబీపేట: అండర్-19 వాలీబాల్ పోటీలు ఆదివారం నుంచి బీబీపేట మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు క్రీడాభారతి మండల కన్వీనర్ బాలకృష్ణ శుక్రవారం తెలిపారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం లోపు ప్రతి గ్రామం నుంచి ఒక జట్టు చొప్పున పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నవీన్, హరీష్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

జనహిత పాదయాత్రలో మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్



కామారెడ్డి టౌన్: వికారాబాద్ జిల్లాలో నిర్వహించిన జనహిత పాదయాత్రలో కామారెడ్డి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ శుక్రవారం పాల్గొన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ తదితరులు పాదయాత్రలో ఉన్నారు.

మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా శివశంకర్

దోమకొండ: గొట్టిముక్కుల గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. సంఘం భవనంలో జరిగిన సమావేశంలో కుల సంఘ సభ్యుల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముదాం శివశంకర్, ఉపాధ్యక్షుడిగా ముదాం లింగం, ప్రధాన కార్యదర్శిగా ముదాం నాగయ్య, కోశాధికారిగా ఆకుల నర్సింలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ఏడాది కాలం పాటు పనిచేస్తుందని సంఘం సభ్యులు తెలిపారు.

బాధ్యతల స్వీకరణ





లింగంపేట ఏపీఎం వినోద్, మద్నూర్ ఏపీఎం జగదీశ్



తాడ్వాయి ఏపీఎం రాజును అభినందిస్తున్న సిబ్బంది

మద్నూర్/తాడ్వాయి/లింగంపేట(ఎల్లారెడ్డి): లింగంపేట ఐకేపీ ఏపీఎంగా వినోద్‌కుమార్, మద్నూర్ ఏపీఎంగా జగదీశ్, తాడ్వాయి ఏపీఎంగా రాజు బాధ్యతలు స్వీకరించారు. సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలే ముఖ్యం



నస్రుల్లాబాద్/పిట్లం: బిడ్డ ఆరోగ్యంగా ఎదగాలంటే తల్లిపాలే కీలకమని అంగన్వాడి సూపర్‌వైజర్లు వాణి, సుమలత అన్నారు. శుక్రవారం నస్రుల్లాబాద్ మండలంలోని కామిశెట్టిపల్లి అంగన్వాడీ కేంద్రంలో, పిట్లం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలునిర్వహించారు. చిన్నారు ఆరోగ్యం కోసం తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.